సాక్షి హైదరాబాద్

ఆదివారం ∙ 4 ∙ ఆగస్టు ∙ 2024






బుట్టబొమ్మా.. బుట్టబొమ్మా..

భారతీయ శాస్త్రీయ నృత్యాలు, ఒడిస్సీ, భరతనాట్యం, మణిపురి, రవీంద్రనాథ్ ఠాగూర్ శైలి, వివిధ జానపద రూపాలు, కళా ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో అలరించాయి. బెంగాలీ వంటకాలు, చేనేత హస్తకళా ఉత్పత్తులు ఆకట్టుకున్నాయి. శనివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో 'ఎస్ప్రిర్మితి' పేరుతో రెండ్రోజుల పాటు జరిగే సాంస్కృతిక ప్రదర్శనలను విశ్రాంత ఐఏఎస్ చందనాఖాన్, డాక్టర్ సుభీర్‌కుమార్ చౌదరిలు ప్రారంభించారు. శిల్పారామం, బెంగాలీస్ ఇన్ హైదరాబాద్ సంయుక్తాధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

– మాదాపూర్

ఫరియా హొయలు



తారల తలుక్కు

69వ ఫిల్మ్‌ఫేర్ సౌత్-2024 అవార్డుల ప్రదానోత్సవంలో తారలు తళుక్కున మెరిశారు. టాలీవుడ్, మాలీవుడ్, కోలీవుడ్‌లకు చెందిన పలువురు సినీ తారలు సందడి చేశారు.. కార్యక్రమానికి ఫరియా అబ్దుల్లా, సందీప్ కిషన్ హోస్ట్‌గా వ్యవహరించారు.

- వివరాలు సిటీ ప్లస్‌లో▸

ఒక్క రోజులో చిక్కిన 309 మంది మందుబాబులు

సాక్షి, సిటీబ్యూరో: ఒక్క రోజులోనే 309 మంది మందుబాబులు పోలీసులకు చిక్కారు. సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పోలీసులు వారాంతాల్లో స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ (డీడీ)లు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 2న నిర్వహించిన డీడీలో ఏకంగా 309 మంది నిషాచరులు పట్టుబడ్డారు. ఇందులో 261 మంది ద్విచక్ర వాహనదారులు కాగా.. 11 మంది త్రీవీలర్లు, 36 మంది ఫోర్ వీలర్లు, ఒకరు భారీ వాహనదారులు ఉన్నారు. పోలీసులకు చిక్కిన మందుబాబుల్లో 33 మందిలో బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్‌ట్రేషన్ (బీఏసీ) మోతాదు 200 ఎంజీ/100 ఎంఎల్, 550 ఎంజీ/100 ఎంఎల్‌గా నమోదయింది. ఆయా నిషాచరులను పోలీసులు న్యాయస్థానంలో హాజరుపరిచారు.

కళ్లెదుటే కన్నుమూసిన కుమారుడు

- తండ్రికి తీవ్ర గాయాలు
- రాంగ్ రూట్‌లో వచ్చి కారు బీభత్సం
- బాలుడి దుర్మరణం



శివసూర్య

గోల్కొండ: రాంగ్ రూట్‌లో వచ్చిన కారు ఓ బాలుడి ప్రాణాలను బలిగొన్న ఘటన శనివారం ఉదయం గోల్కొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. గోల్కొండ ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. ఇబ్రహీంబాగ్‌కు చెందిన రమేష్, సంగీతల కుమారుడు శివసూర్య గోల్కొండ సమీపంలోని తరుణ్ టాలెంట్ స్కూల్‌లో ఒకటో తరగతి చదువుతున్నాడు. శనివారం ఉదయం రమేష్ కుమారుడు శివసూర్యను తీసుకొని బైక్‌పై స్కూల్‌కు బయలుదేరారు. ఇంతలో రాంగ్‌రూట్‌లో వచ్చిన కారు రమేష్ బైక్‌ను వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రమేష్‌తో పాటు శివసూర్యకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది అక్కడికి వచ్చి స్పృహ కోల్పోయిన శివసూర్యకు సీపీఆర్ నిర్వహించారు. అనంతరం ఆసుపత్రికి తరలించగా బాలుడు అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. కారు నడుపుతున్న శ్రీనాథ్ షేక్‌పేట్ మారుతీనగర్ కాలనీలో ఉంటూ డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్నట్లు తెలిసింది. స్నేహితులతో కలిసి పార్టీ చేసుకుని కారులో తిరిగి వస్తున్న శ్రీనాథ్ మద్యం మత్తులో ఉన్నాడని ఘటన స్థలంలో ఉన్న ప్రజలు అంటున్నారు. ప్రమాదానికి కారణమైన కారు పల్టీలు కొట్టిందని, మత్తులో ఉన్న శ్రీనాథ్ అత్యంత స్పీడ్‌లో ఉండి అదుపు చేయకపోవడంతోనే ఈ ప్రమాదం సంభవించిందని పోలీసులు చెబుతున్నారు. నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలిసింది.

ప్రత్యక్ష నరకం మీరెప్పుడైనా చవిచూశారా? అయితే.. ఉప్పల్- నారపల్లి రహదారిలో ప్రయాణించండి నరకం ఎలా ఉంటుందో తెలుస్తుంది. ఆరేళ్లుగా వాహనదారులు, ప్రయాణికులు, స్థానికులు, వ్యాపారులు తిప్పలు పడుతూనే ఉన్నారు. వరంగల్ జాతీయ రహదారిలో ఉప్పల్- నారపల్లి మధ్య 6.2 కిలో మీటర్ల మేర చేపట్టిన కారిడార్ ఎలివేటెడ్ ఫ్లై ఓవర్ పనులు అర్ధాంతరంగా ఆగిపోవడంతో నిత్యం నరకాన్ని అనుభవించాల్సి వస్తోందని వాహనదారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. దుమ్మూ ధూళి.. బురద.. కంకర తేలి గుంతలు ఏర్పడి.. వానొస్తే రోడ్డుపై కుంటలను తలపిస్తున్నాయి. ఎక్కడ గొయ్యి ఉందో తెలియక ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన దుర్గతి పట్టింది. ఆరేళ్లుగా ఈ దురావస్థతోనే ప్రజలు కాలం వెళ్లబుచ్చుతుండటం శాపంలా పరిణమించింది. ఎంతటి దయనీయ పరిస్థితి దాపురించిందో ప్రజాప్రతినిధులు అర్థం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. తమ గోడు ఎవరితో చెప్పుకోవాలో తెలియక కొట్టుమిట్టాడుతున్నారు ఉప్పల్ ఫ్లై ఓవర్ నిర్మాణ బాధితులు. ఇప్పటికైనా ఏళ్లుగా పడుతున్న నరకం నుంచి తమను గట్టెక్కించాలని వేడుకొంటున్నారు.

– ఉప్పల్

6.2 కిలో మీటర్ల మేర గుంతలమయం | కంకర తేలి ఛిద్రమైన రహదారి

అడుగుకో అగాధం.. అంతా వివాదం | అర్ధాంతరంగా ఆగిపోయిన కారిడార్ పనులు

నిమిషానికి 960-1000 వాహనాల రాకపోకలు	దుమ్మూ ధూళితో వేలాది కోట్ల రూపాయల వ్యాపారాలకు దెబ్బ	ఆరేళ్లుగా వాహనదారులు, స్థానికులకు తప్పని తిప్పలు	ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన దుస్థితి



ఛిద్రమైన ఉప్పల్ రహదారి

ఎన్నాళ్లీ నరకం?

ఆరేళ్లుగా పూర్తికాని ఉప్పల్- నారపల్లి ఫ్లైవంతెన

వరంగల్ జాతీయ రహదారిలో ఉప్పల్ నుంచి నారపల్లి వరకు 6.2 కిలో మీటర్ల మేర 148 పిల్లర్లతో ఫ్లై ఓవర్ పనులకు అప్పటి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపన చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్ట్ వ్యయం రూ.625 కోట్లు. 2018 జులైలో ప్రారంభమైన పనులు 2020 జూన్‌లో పూర్తి కావాలి. కానీ.. పనులు ఇప్పటికీ పూర్తి కాలేదు. పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో 6.2 కి.మీ మేర రోడ్డంతా గుంతలమయంగా మారింది. దీంతో ప్రజలు, వాహనదారులు నిత్యం ప్రత్యక్ష నరకాన్ని అనుభవిస్తున్నారు. ఈ రహదారిలో నిమిషానికి దాదాపు 960 నుంచి 1000 వరకు వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఉప్పల్ కూడా ఒకటి. దీంతో రోడ్డు సరిగా లేకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అనేక మంది అమాయకులు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు సైతం కోల్పోయిన ఘటనలున్నాయి.

అభివృద్ధి శరవేగం.. ఇటు అధ్వానం..

ఉప్పల్ నుంచి నల్ల చెరువు వరకు రోడ్డుకు ఇరు వైపులా ఉన్న వర్తక, వాణిజ్య దుకాణాలు రోడ్డు వెడల్పు పనులతో తీవ్రంగా నష్టపోయాయి. ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నల్ల చెరువు వరకు రోడ్డుకు ఇరువైపులా 450 షాపులు ఉన్నాయి. ఫ్లై ఓవర్ నిర్మాణంతో రోడ్డు సరిగా లేని కారణంగా వ్యాపారాలు పూర్తిగా దెబ్బ తిన్నాయని వ్యాపారులు లబోదిబోమంటున్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల జాబితాల్లో ఉప్పల్ మొదటి స్థానంలో ఉంది. ఒకవైపు మెట్రో రైలు.. మినీ శిల్పారామం, స్కైవాక్ వంతెన, ఉప్పల్ టు నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం.. ఇలా ఎటు చూసినా అన్నివిధాలా ఉప్పల్ శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. కానీ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనుల్లో జాప్యంతో ఇక్కడి ప్రజలు, వాహనదారులు, వ్యాపారులు ఆరేళ్లుగా నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. కేవలం రెండేళ్లలో పూర్తి కావాల్సిన నిర్మాణానికి అనేక అడ్డంకులు రావడంతో పనులు నిలిచి పోయాయి. దీంతో ఇక్కడి ప్రజలకు ఎదురు చూపులే మిగిలాయి.

కాంట్రాక్టు రద్దు చేశారా?

ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనుల కాంట్రాక్టును గాయత్రీ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ దక్కించుకున్న విషయం విదితమే. కానీ.. పనుల్లో తీవ్ర జాప్యం కారణంగా సదరు సంస్థ గడువులోగా పూర్తి చేయడంలో పూర్తిగా విఫలమైంది. దీంతో సదరు కాంట్రాక్టును ప్రభుత్వం రద్దు చేసినట్లు ప్రకటించింది. మరో సంస్థకు మిగిలిన పనులను అప్పగించేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది.

బిజినెస్ నిల్..

వరంగల్ జాతీయ రహదారి ఉప్పల్ మార్గంలో స్టేషనరీ, వస్త్ర, వాణిజ్య షాపులు, పూజా సామగ్రి, కిరాణా, ఆటోమొబైల్, ఫర్నిచర్, స్వీట్ దుకాణాలు, హోటళ్లు తదితర అనేక వ్యాపారాలు మనుగడ పొందుతున్నాయి. కాగా.. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల కారణంగా దుమ్మూ ధూళితో వ్యాపారాలు దెబ్బ తిన్నాయి. రోడ్లు వేయక పోవడం, విద్యుత్ స్తంభాలను మార్చకపోవడం, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచక పోవడంతో వందలాది మంది వ్యాపారులు అవస్థలు పడుతున్నట్లు వర్తక సంఘం ప్రతినిధులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.



ఉప్పల్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ రద్దీ

ఆరేళ్లుగా వ్యాపారాలు నిల్..



కారిడార్ నిర్మాణ పనులు ప్రారంభించినప్పటి నుంచి రోడ్లు లేక దుమ్ము కొట్టుకుపోవడంతో గిరాకీ లేక అవస్థలు పడుతున్నాం. 90 శాతం గిరాకులు దెబ్బతిన్నాయి. వ్యాపారులమంతా తీవ్రంగా నష్టపోయాం.

– శేఖర్ సింగ్, ఉప్పల్ వర్తక సంఘం ప్రతినిధి


రోడ్డుపైకి రావాలంటే సాహసం చేయాల్సిందే..



ఉప్పల్ రోడ్డు మీదకు రావాలంటే సాహసం చేయాల్సి వస్తోంది. ఏళ్లుగా పాడైపోయిన రోడ్ల మీద వాహనం నడిపి ఆరోగ్యం పోగొట్టుకోవాల్సి వస్తోంది. ఎవరికి ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండాపోయింది. మా బాధలను పట్టించుకునే వారే లేకుండాపోయారు. స్కూల్ పిల్లలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

– శ్రీనివాస్ గౌడ్, స్కూల్ కరస్పాండెంట్


గత ప్రభుత్వ అశ్రద్ధతోనే..



అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అశ్రద్ధ వల్లనే రోడ్డు ఎటూ కాకుండా పోయింది. ప్రజలు ఎన్నో అవస్థలు పడుతున్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పని చేయాలి. కాని పార్టీలను దృష్టిలో పెట్టుకుని కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరితగతిన ముందుకు వచ్చి నిర్ణయం తీసుకోవాలి.

– మేకల శివారెడ్డి, ఉప్పల్ పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్

తాగునీటికి బేఫికర్!



జలాశయాల్లో సమృద్ధిగా నీరు

- ఎగువ ప్రాంతాల నుంచి వరద ప్రవాహం
- రెండు చోట్ల అత్యవసర పంపింగ్ ఎత్తివేత

ప్రధాన రెండు జలాశయాల్లో నీటి మట్టం ఇలా

ప్రధాన జలాశయం	పూర్తి నీటి మట్టం	ప్రస్తుతం	గతేడాది (అడుగుల్లో)
నాగార్జున సాగర్	590.000	544.100	514.900
శ్రీపాద ఎల్లంపల్లి	885.000	883.800	853.100

సాక్షి, సిటీబ్యూరో: హైదరాబాద్ మహా నగరంలో తాగునీటి సరఫరాకు ఇక ఎలాంటి ఢోకా ఉండబోదు. నగరానికి తాగునీరు అందించే ప్రధాన జలాశయాలైన నాగార్జున సాగర్, శ్రీపాద ఎల్లంపల్లిలలో సమృద్ధిగా జలాలు వచ్చి చేరాయి. దీంతో జలమండలి అధికారులు రెండు జలాశయాల్లో ఏర్పాటు చేసిన అత్యవసర పంపింగ్ మోటార్లను తొలగించి గ్రావిటీ ద్వారా జలాల తరలింపు ప్రక్రియ ప్రారంభించారు. కృష్ణా, గోదావరి బేసిన్‌లో భారీ వర్షాలు కురుస్తుండటంతో సాగర్, ఎల్లంపలి జలాశయాల్లో నీటి మట్టం భారీగా పెరిగింది. వాస్తవంగా గతేడాది కృష్ణా, గోదావరి బేసిన్‌లో సరైన వరద నీరు వచ్చి చేరకపోవడంతో నాగార్జునసాగర్, శ్రీపాద ఎల్లంపల్లి జలాశయాల్లో నీటి మట్టం పూర్తిగా పడిపోయింది. సుదీర్ఘ కాలం తర్వాత రెండు జలాశయాల్లో అత్యవసర మోటార్లు ఏర్పాటు చేసి డెడ్ స్టోరేజీ నీటిని అత్యవసర పంపింగ్ ప్రక్రియ చేపట్టారు. తాజాగా జలాశయాల్లో నీటి మట్టం పెరగడంతో అత్యవసర పంపింగ్ మోటార్లను తొలగించారు.

జలాశయాలే ఆధారం..

మహా నగరానికి తాగునీటి అవసరాలకు జలాశయాల సరఫరానే ఆధారం. ప్రధాన జలాశయాలైన నాగార్జున సాగర్, శ్రీపాద ఎల్లంపల్లి జలాశయాల నుంచే సుమారు 75 శాతానికిపైగా నీటి తరలింపు ఉంటుంది. నాగార్జున సాగర్ జలాశయం నుంచి కృష్ణా తాగు నీటి సరఫరా పథకం ఫేజ్- 1, 2, 3 ద్వారా రోజువారీ 270 ఎంజీడీల నీటిని తరలిస్తున్నారు. గోదావరి బేసిన్‌లోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెకు గోదావరి నీటి సరఫరా పథకం-1 ద్వారా 168 ఎంజీడీల నీరు తరలిస్తున్నారు. ప్రస్తుతం రెండు జలాశయాల్లో ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రస్తుతం సాగర్‌లో 196.970 టీఎంసీలు, శ్రీపాద ఎల్లంపల్లిలో 15.907 టీఎంసీల నీరు ఉంది. ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు రావడంతో నీటిమట్టం మరింత పెరిగే అవకాశాలున్నాయి.

వజ్రాలంటే ఇష్టం

సినీనటి కాజల్

బంజారాహిల్స్: తనకు వజ్రాలతో చేసిన నగలంటే ఎంతో ఇష్టమని సినీనటి కాజల్ అగర్వాల్ అన్నారు. జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్- 36లోని నీరూస్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన త్యోహార్ సిల్వర్ జ్యువెలరీ స్టోర్‌ను శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కాజల్ మాట్లాడుతూ.. స్వర్ణాభరణాల ధరలు పెరిగిన ప్రస్తుత సమయంలో సిల్వర్ జ్యువెలరీతో ఎన్నో విభిన్న రకాల డిజైన్లు తయారవుతున్నాయని.. ఇవి అందరికీ అందుబాటులో ఉంటున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో త్యోహార్ ఫౌండర్ సుచితా అహూజా, బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ గ్యారెత్ ఓవెన్ తదితరులు పాల్గొన్నారు.



18 కి.మీ.. | 295 ఎకరాలు

రావిర్యాల టు నెట్ జీరో సిటీ వరకు సర్వే షురూ

- ఆరు లేన్లు.. 200 అడుగుల విస్తీర్ణంతో రహదారి
- భూసేకరణకు సర్వే చేపట్టిన రెవెన్యూ యంత్రాంగం
- ఎలివేటెడ్ రోడ్డుతో పాటు మెట్రోలైన్ విస్తరణ సైతం..



సాక్షి, సిటీబ్యూరో: రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం ముచ్చర్లలో నిర్మించతలపెట్టిన ఫోర్త్ సిటీకి చేరుకునే రాచమార్గానికి రెవెన్యూ యంత్రాంగం సర్వే చేపట్టింది. ఔటర్ రింగ్‌రోడ్డు రావిర్యాల ఎగ్జిట్ 13 నుంచి కొంగరకలాన్, ఎలిమినేడు, తిమ్మాపూర్, రాచలూరు, పంజగూడల మీదుగా మీర్‌ఖాన్‌పేట వరకు 18 కిలోమీటర్లు.. ఆరులేన్లు.. 200 అడుగుల విస్తీర్ణంలో విశాలమైన ఎలివేటెడ్ కారిడార్ రోడ్డును నిర్మించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే.

ఇటీవల బేగరికంచెలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ శంకుస్థాపనకు విచ్చేసిన సీఎం రేవంత్‌రెడ్డి తక్షణమే రోడ్డు సర్వే పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసిన విషయం విదితమే. ఆ మేరకు రెవెన్యూ అధికారులు శనివారం శాటిలైట్ సర్వే పనులు షురూ చేశారు.

రైతులు అభ్యంతరం చెబుతారా?

- ఈ రోడ్డుకు ఇబ్రహీంపట్నం మండలంలో 103 ఎకరాలు, కందుకూరు మండలంలో 192 ఎకరాల చొప్పున మొత్తం 295 ఎకరాల భూమి అవసరమని ప్రాథమికంగా అంచనా వేశారు. ఇప్పటికే ఈ మార్గం నుంచి రోడ్డు కూడా ఉంది. ఇరువైపులా అదనంగా మరికొంత భూమిని సేకరించి, విస్తరింపజేస్తే సరిపోతుంది. భూ సేకరణతో పాటు ఖర్చు కూడా తక్కువ అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఎలివేటెడ్ కారిడార్ రోడ్డు వెంటే మెట్రోలైన్ వేయాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది. ప్రైవేటు పట్టా భూముల నుంచి రోడ్డు నిర్మాణం ఖర్చుతో కూడిన వ్యవహారం.
- భూ సేకరణ విషయంలో రైతుల నుంచి పలు అభ్యంతరాలు వ్యక్తం అయ్యే అవకాశమూ లేకపోలేదు. విలువైన ఈ భూములను రోడ్డుకు ఇచ్చేందుకు నిరాకరించే అవకాశం ఉంది. దీంతో సాధ్యమైనంత వరకు తక్కువ ఖర్చుతో ప్రభుత్వ భూముల నుంచే ఈ రహదారిని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఈ ప్రతిపాదిత రోడ్డు మార్గం నుంచే ఎయిర్‌పోర్టు వరకు మెట్రోలైన్ సేవలను విస్తరించనున్నట్లు ప్రకటించడంతో ఆ మేరకు ఏర్పాట్లు చేస్తోంది.

నాలుగేళ్లలో మారనున్న రూపురేఖలు..

అన్నీ సవ్యంగా జరిగితే వచ్చే ఏడాది నాటికి ఈ రోడ్డు పనులు ఓ దశకు చేరుకోనున్నాయి. నాలుగేళ్లలో ఈ ప్రాంత రూపురేఖలను పూర్తిగా మారిపోయి.. న్యూయార్క్‌కు దీటైన అద్భుత నగరం కళ్లముందు ఆవిష్కృతమయ్యే అవకాశముంది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో నిన్న మొన్నటి వరకు స్తబ్దుగా ఉన్న రియాల్టీ రంగం మళ్లీ కదలిక వచ్చింది. కాగా.. ఇప్పటికే మంజూరై, పలు సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన యాచారం నుంచి ప్రతిపాదిత నగరం వరకు నిర్మించతలపెట్టిన 12 కిలోమీటర్లు.. వంద అడుగుల విస్తీర్ణం (మొత్తం 118 ఎకరాలు) రోడ్డు పనుల్లోను కదలిక తీసుకొచ్చింది. తాజాగా రోడ్లు భవనాలశాఖ అధికారులు గతంలో చేసిన సర్వేను, రోడ్డు మ్యాప్‌ను ఇటీవల పరిశీలించడం కొసమెరుపు.

Friendship Day & Sisters Day Greetings
VIVEKANANDA DEGREE & PG COLLEGE
(Affiliated to Osmania University) UG DOST College Code:11250 PG College Code:1250 CO- EDUCATION
Opp. BJP Office, Kukatpally Bus Stop, KUKATPALLY, Hyd-72.
- Ph : 93940 68321, 040-40116098, 7842302977 -
Website: www.vivekanandadegreecollege.com vdckukatpally@gmail.com
UG COURSES
B.Sc M.C.Cs I M.P.Cs I M.S.Cs I M.S.Data Science Mb.C.Bt I Bc.C.Bt
B.Com General Business Analytics Comp.Appl
BA History Economics Political Science
BBA Bachelor of Business Administration
BCA Bachelor of Computer Applications
M.Sc Computer Science
M.Com
NEW COURSES B.Com Finance B.Sc Honours in computer Science (4 Years)

నగరంలో నేడు..

- ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ జర్నలిస్ట్ అవార్డు ప్రదాన కార్యక్రమం.. రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాలులో ఉదయం 10.30గంటలకు
- అపోలో హాస్పిటల్ గ్రూప్ రీజనల్ సీఈఓ డాక్టర్ సుబ్రహ్మణ్యం యాదవల్లి ఆధ్వర్యంలో మాదాపూర్‌లోని హోటల్ దస్పల్లా కన్వెన్షన్ సెంటర్‌లో 'ది రిసిలీయంట్ పాత్' పుస్తకావిష్కరణ సాయంత్రం 5.45 గంటలకు
- బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జాతీయ వాయిద్య కళాకారుల సంఘం ఆధ్వర్యంలో మంగళంపల్లి బాలమురళీ కృష్ణ 94వ జయంతి వేడుకలు.

ప్రతి దరఖాస్తుపై దృష్టి సారించండి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశం



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సాక్షి, సిటీబ్యూరో: తహసీల్ కార్యాలయాలకు వచ్చే ప్రతి దరఖాస్తును పరిశీలించి సమస్యను పరిష్కరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తహసీల్దార్లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీఓలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల నుండి వచ్చిన ప్రతి దరఖాస్తును తేదీ వారీగా నమోదు చేసి అదే రోజు సంబంధిత సెక్షన్లకు అందజేయాలన్నారు. ప్రజా పాలన సేవా కేంద్రంలో ఎలాంటి లోటుపాటు లేకుండా చూడాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటాచారి, ఆర్డీవోలు మహిపాల్, దశరథ్ సింగ్ పాల్గొన్నారు.

అమృత్ ఎస్టీపీలకు మహర్దశ

- రూ. 3849.10 కోట్ల నిధులు మంజూరు
- 39 మురుగు నీటి శుద్ధి కేంద్రాల నిర్మాణం

సాక్షి, సిటీబ్యూరో: మహానగరంలో వంద శాతం మురుగు శుద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు కనిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకం కింద మంజూరు చేసిన 39 మురుగు నీటి శుద్ధి కేంద్రాల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం శనివారం రూ. 3849.10 కోట్ల నిధులకు పరిపాలన మంజూరు ఇచ్చింది. ఓఆర్ఆర్, జీహెచ్ఎంసీ పరిధిలోని స్థానిక సంస్థలతో పాటు మూసీ నది ప్రక్షాళన కోసం వీటిని నిర్మించనున్నారు. మొత్తం ఎస్టీపీల్లో ఒక ఎస్టీపీ పీపీపీ మోడ్ లో, మిగిలిన 38 ఎస్టీపీలను హైబ్రిడ్ అన్యూయిటీ మోడల్ (హమ్)విధానంలో నిర్మించనున్నారు.ఇవి అందుబాటులోకి వస్తే.. 972 ఎంఎల్డీల మురుగును శుద్ధి చేయవచ్చు.

రెండు ప్యాకేజీల్లో

అమృత్ మురుగుశుద్ధి కేంద్రాల నిర్మాణ పనులు రెండు ప్యాకేజీల్లో పూర్తి చేయనున్నారు. ప్యాకేజీ-1లో 16 ఎస్టీపీలును, ప్యాకేజీ-2లో 22 ఎస్టీపీలు నిర్మిస్తారు. నిర్మాణ సంస్థ ఎస్టీపీలను నిర్మించి 15 ఏళ్లపాటు నిర్వహణకు చేపట్టనుంది. మొత్తం ఎస్టీపీల నిర్మాణ వ్యయం రూ. 2569.81 కోట్లు కాగా, 15ఏళ్లపాటు నిర్వహణకు రూ. 1279.29 కోట్లు అంచనా వ్యయం కానంది. ఎస్టీపీల ప్రాజెక్టుల నిర్మాణ వ్యయంలో కేంద్రం 30శాతం, రాష్ట్రం 30 శాతం, నిర్మాణ సంస్థ 40 శాతం నిధులు సమకూర్చనుంది.



ఇప్పటికే మురుగు నీటి శుద్ధి కోసం..

ఇప్పటికే వంద శాతం మురుగునీటి శుద్ధి లక్ష్యంగా ఎస్టీపీల పనులుసాగుతున్నాయి. సుమారు 1259.50 ఎంఎల్డీల మురుగు నీటిని శుద్ధి చేసేందుకు మొత్తం రూ.3866.41 కోట్ల అంచనా వ్యయంతో మూడు ప్యాకేజీల్లో 31 కొత్త మురుగు నీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీ) నిర్మాణ పనులు చేపట్టారు. అందులో కొన్నింటి నిర్మాణాలు పూర్తయి ప్రారంభం కాగా,మిగతా వాటి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. తాజాగా కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం కింద కొత్త ఎస్టీపీల నిర్మాణం కానున్నాయి.

అమృత్ ఎస్టీపీలు ఇలా..

నిర్మించే ప్రాంతం	సామర్థ్యం (ఎంఎల్డీల్లో)
ఉస్మాబావి	100.00
తిమ్మక్కచెరువు	98.50
పీర్జాదిగూడ	61.00
నాగారంలేక్	47.50
హైదరాబాద్ పబ్లిక్ స్కూల్	36.50
నల్లచెరువు-2	36.50
హైదర్షాకోట్	36.50
మాసబ్ చెరువు	36.50
కొర్రెముల	34.50
నార్సింగ్	34.50
బాపుఘాట్ సంగం	31.00
కుంట్లూర్	31.50
అమీన్‌పూరా	28.00
తెల్లాపూర్	31.00
యంమనంపేట	26.00
ఇక్రిశాట్	24.50
ఉమ్దాసాగర్	23.50
ఈదుల చెరువు	23.50
గండిగూడెం	22.50
ఫతేనగర్-2	20.00
చిత్రపురి కాలనీ	20.00
సాధన చెరువు	20.00
గుర్రం చెరువు	19.50
మీర్‌పేట	18.00
నవకుంట లేక్	14.50
పల్లెచెరువు	13.50
బాచుగూడెం	12.50
రావిర్యాల	12.00
కొండపల్లి	9.00
పోతయ్యపల్లి లేక్	7.50
గౌరెల్లి	7.00
చేర్యాల లేక్	6.50
బొంగులూర్	5.50
కాప్రా	5.50
బండ్లగూడ	5.50
కాముని లేక్	2.50
గౌడవల్లి	1.50
కొత్వాల్ చెరువు	1.00

సతీశ్ రెడ్డికి నేడు పురస్కారం ప్రదానం

సాక్షి, సిటీబ్యూరో: రక్షణ శాఖ మంత్రి శాస్త్రీయ సలహాదారు, డీఆర్‌డీవో మాజీ చైర్మన్, ప్రముఖ శాస్త్రవేత్త జి.సతీశ్‌రెడ్డి తెలుగు వైభవ పురస్కారం అందుకోనున్నారు. ఈ అవార్డును మండలి వెంకట కృష్ణారావు 99వ జయంతి సందర్భంగా అందజేయనున్నారు. ఆదివారం ఏపీలోని అవనిగడ్డలో ఉన్న గాంధీక్షేత్రంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యు.వి.దుర్గాప్రసాద్ రావు, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకటశేషసాయి ముఖ్యఅతిథులుగా హాజరుకానున్నారు. ఈ సభకు అధ్యక్షుడిగా ఏపీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి గ్రంధి భవానీ ప్రసాద్ హాజరుకానున్నారు.

నేడు టూరిజం ప్లాజాలో చర్చా కార్యక్రమం

లక్డీకాపూల్: నూతన ఆర్వోఆర్ చట్టం -2024 ముసాయిదాపై చర్చా కార్యక్రమాన్ని ఆదివారం బేగంపేట్ టూరిజం ప్లాజాలో నిర్వహించనున్నట్లు తెలంగాణ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ తెలిపారు. ప్రజలకు సులభంగా, వేగంగా సేవలు అందించేందుకు ప్రభుత్వం భూసంస్కరణలకు శ్రీకారం చుట్టిందని, దీనిలో భాగంగా నూతన ఆర్వోఆర్ చట్టాన్ని తేనుందన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

ADMISSIONS
■ FAST TRACK ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, B.Tech ఫెయిల్, డిగ్రీ, B.Tech, LLB, పిజి, ఫార్మసీ, నర్సింగ్, అగ్రికల్చర్ 9494903629 కొన్ని సీట్లు మాత్రమే [W-1242438]

Real Estate
■ 12,999/-కే గజం HMDA అప్రూవ్ కొంగర కలాన్ కలెక్టరేట్, Fox Conn, TCS, టౌన్‌షిప్స్ & IT Hubs దగ్గరలో న్యూవెంచర్‌లో ప్లాట్లు అమ్మబడును. బ్యాంకు లోన్స్ Avil. ఫోన్: 8309376230 [H-782756]
■ శ్రీ సాయిరామ్ రియల్ ఎస్టేట్స్ & హాస్టల్స్: కూకట్‌పల్లి, అమీర్‌పేట, మాదాపూర్, గాజీ దొడ్డి ఏరియాలలో క్లియర్ టైటిల్ గల ప్రాపర్టీస్ అమ్మాలన్నా లేదా కొనాలన్నా సంప్ర: ✆ 90320 11279 [B-3956]
■ 3 Acres beautiful Farmland, North Facing, one Borewell, Worker's Quarters, Gate, Wall and Fenced, Good Soil, Very Near to Moinabad, JBIT, Bhaskar Medical College, Gurukul School. Very close to Amdapur Village. Very peaceful surroundings. New Tar Road laying in progress. Ideal for Group Farm Plots or Individual Farm Houses. Contact: 9952736099, 73820 76699. [HA-5428]
■ We Deal In All Types of Litigation Lands, Revenue Works Like Mutation, CCLA, Pahani Etc. Ph: 7671886273 [H-796142]

BUILDING & CONSTRUCTION
■ ఇల్లు కట్టి ఇవ్వబడును. అతి తక్కువ Sft రేట్లతో (1499-1799) గుడ్ క్వాలిటీ మెటీరియల్స్, వాస్తు ప్రకారంగా వర్కింగ్ ప్లాన్స్‌తో & GHMC పర్మిషన్స్‌తో అతి తక్కువ సమయంలో కన్‌స్ట్రక్షన్ చేయబడును. 9676804219 [HA-796323]
■ SVS Building & Construction కస్టమర్ ఛాయిస్‌తో 100% వాస్తుతో హౌస్ కన్‌స్ట్రక్షన్ చేసి ఇవ్వబడును. సంప్రదించండి: 8142364118 [H-800442]

COMMERCIAL
■ 3300sft 1st & 3rd Flr Each Suitable for Corporates, Institutions & Offices Above Kalyan Jewellers Opp: Fruit Market Dilsukhnagar. Ph: 9949242508,9908019465 [H-778953]

FLAT FOR SALE
■ Shamshabad 3 BHk (E/F) Flat For Sale in a Gated Community 1368 Sq.ft Ph: 9618411545 [H-796138]
■ Nagole Co-op Bank Cly Rd-No-19, Sai Krupa Resi, 3BHK, 1485 Sft + 100Sft Parking W/F Furnished Flat, water, CCTV, Safety, Access to Terrace Rs-83.50 Laks. Call : 9154059739 [H-189700]
■ Dilsukhnagar Chaitanyapuri 3 BHK 2150 Sft, 2 BHK 850 Sft, 24 Hrs Water, Lift, Generator, Under Construction. Ph:9866208371, 9121868110 [HA-98045]
■ Luxury 3 BHK Ready to Occupy Flats, Near Habsiguda / Mallapur. Last Few Flats For Sale. Highrise Gated Community. Modern Amenities. Must Visit! Call: 08069045562 [HA-448]

PLOTS FOR SALE
ఫ్లాష్... ఫ్లాష్... యాదాద్రిలో కస్టమర్ మేళా YTDA లేఅవుట్‌లో యాదాద్రి మున్సిపాలిటీ పరిధిలో స్వామివారి టెంపుల్‌కు అతి సమీపంలో తక్షణమే ఇల్లు కట్టుకోవడానికి అనువైన లేఅవుట్. బ్యాంక్ లోన్ సదుపాయం. పోలీస్ కమిషనరేట్ & యాదాద్రి ఆర్టీసీ డిపో ప్రక్కన. పెట్టిన పెట్టుబడి అతి త్వరలోనే రెండింతలు అయ్యే అవకాశం కలదు. 9866608313, 9849178880

■ Closing Offer Gated Community Project 1 BHK & 2 BHK Flats Only. Ready to move With Luxury Amenities at Pati Road, Patancheru. Don't Miss IT. Contact: 8790665271 [H-778841]

FOR SALE
■ Villa in Quiet Gandipet Lake Side For Sale. 5750 sft, Gated, Lift. Call: 9885780008 [HA-17166]

HOUSE FOR SALE
■ Tellapur - Villa For Sale & Manikonda - House For Sale 200 & 267 Sqryds, Genuine Buyers Only Call: 9989975155, Dynamic Realtors, Jubileehills [HA-3809]
■ G+3 Floors, Indp House 194 Sqyds, Dharani Nagar, Near Allwyn Colony, Phase-2, Kukatpally No Brokers Ph: 9440238321, 8074063565 [H-778954]
■ Dilsukhnagar, 240 Sq.yds North Facing Ground Plus 2 Floors, 6000 sft, Pillars Constructed House. Ph: 9440124973 [HA-32458]

LAND FOR SALE
■ మన తెలంగాణలో రెండవ హైదరాబాద్‌గా డెవలప్ అవుతున్న వరంగల్ దగ్గరలో కేవలం 15 లక్షలకే 1/2 అర ఎకరం భూమి ఎర్రచందనం, శ్రీగంధం మొక్కలతో ఇవ్వబడును. ఫోన్: 9177619716 [HA-14417]
■ Maheshwaram (Ai City) - 5 mins, 4 Acres, BT Road, Red Soil, Clear Title, Spot Regt. Call MS Reddy: 9966415599 [HA-5002]
■ 1 Acer Land For Sale Sirigiripuram (Village), Towards Gangaram Village, Maheshwaram Mandal, Vinod Kumar:9032628051 [H-796143]
■ Villa Open Plots & Farmland For Sale. @ Moinabad. 600 sq.yds to 2 Acres. Direct Party. Ph: 90636 14446 [H-778844]

PLOT FOR SALE
■ 10 వేలకే 6 లక్ష రూపాయల 121 గజాల ప్లాటు, లక్ష రూపాయల ఎలక్ట్రిక్ స్కూటర్, సొంతం చేసుకోండి. యాదగిరిగుట్ట, కొమరవెల్లి, నారాయణఖేడ్. ఫోన్: 9128245456 [H-783056]
■ 10 గ్రా గోల్డ్ కాయిన్ free. "ఆదూరి" వారి కొత్త వెంచర్ @ రాజాపూర్ (జడ్చర్ల) NH-44-Hyd 200 చ.గ Plot కొనండి. Rs.11,799/- sqyd. Cell: 83338 55099. [L-796423]
■ షాద్‌నగర్ @ కేశంపేట్ టౌన్‌లో DTCP లేఅవుట్ ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్. సైట్ విజిట్ కొరకు. సంప్ర: 9849695027 [H-796186]
■ బెంగళూరు హైవే: షాద్ నగర్ దగ్గర, వరంగల్ హైవే: ఘట్‌కేసర్, యాదగిరిగుట్ట & విజయవాడ హైవే: బాటసింగారంలలో HMDA & DTCP ప్లాట్స్ గII 8500/- నుండి కలవు. EMI & లోన్ సౌకర్యం. ఫోన్: 9652285736, 8886543254 [H-801647]
■ HMDA అప్రూవ్డ్ ప్లాట్స్ @ కొత్తూరు LP. No. Min. 150 చ.గ. బెంగళూరు హైవేకి 5 Km దూరంలో 100ft లైన్స్ రోడ్, Near P&G, Amazon, Voltas & Jhonson. బ్యాంకు లోన్స్. ఫోన్: 6309717208 [HA-1209]

BUILDING/LAND కావలెను
హైదరాబాద్‌లోని ప్రముఖ విద్యా సంస్థకు 10000 Sft. నుండి 2 లక్షల Sft వరకు నిర్మించిన/ నిర్మాణంలో ఉన్న Buildings లీజుకు కావలెను. Land 1 acre to 5 acres లీజుకు కావలెను. రన్నింగ్‌లో లేని స్కూల్స్, కాలేజీలు మరియు ఇంజనీరింగ్ కళాశాలలు సంప్రదించండి.
Owners/Agents Please Contact 814 3096 731

■ HYD-WGL హైవే, బీబీ నగర్ AIIMS కి 8 KM లో ఫామ్ ల్యాండ్ 6 గుంటల ప్లాటు TG పాసుబుక్ రైతు బంధు గజం: 4500 - 5000/-, ఫోన్: 9912005950, www.sahasra.site [HA-35]
■ Batasingaram 400 Sq.yds Open Plot 2 Side Road South 100 Ft, North 25 Ft, Full LRS Paid. Contact: 9866794213 [HA-14420]
■ Near Ramoji Film City 1000 Sq yards Plot (5x200) With Basement & 3 Road Facing. Very Near To National Highway, 2-3km From ORR, ready to built. Cont: 8801475020 [H-796249]
■ Malkapur, SangaReddy, 200 Sqyd, E/F, 2 km-Bombay H/Way, 100 Feet From Main Road, Excellent Location, Surrounded by New Homes Construction. Rs. 25000/- per Sqyd Serious Buyer only. NRI Preferred. 9959279263 (WA), 9246169980 [HA-32474]
■ 1 Acre, 1/2, 1/4 Acre, 5 Guntas - Farm Plot For Sale @ Nedunur - Kandukur- Srisailam Highway. Cont: 9849692493 [HA-796330]
■ 800 Sq yrds (East & West Facing) Plot for Sale in Sanctum at Chevella (Owner) Facing 80 Feet Road. Ph: 7893218886/8125590714 [H-778955]
■ Shankarpally R1 zone semi commercial 2600 Sq.yds per sq. yard 55000 ,40 feet road. Ph: 9347768712, 8008007786 [HA-98022]

PROPERTY FOR SALE
■ Begumpet, Shyamlal Building Near Hyderabad Public School, New Construction Individual Semi Commercial (Running Hospital) Building with Finished Work 200 Sq. yds., G+4 Floors for sale. Rents 2.35 Lakhs Per Month. Price: 4.90 Crores Ph: 9032015898 [HA-15790]

TO-LET
■ 3 BHK Flat For Rent Chaitanyapuri Colony, Near Dilsukhnagar. Car Parking Facility 24 Hrs. Bore & Drinking Water Facility. Cont: 9676865668, 8341276061 [H-796099]

Services
■ RZ INTERIORS Carpentry Wooden Work, Sofa, Doors, Cupboards, False Ceiling, Wooden Polish, Modular Kitchen, Wall Painting, Water Proofing. Ph: 7330678327 [HA-14410]

BUSINESS SERVICE
■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్:9100329739 [H-800433]

BUSINESS OFFER
■ Money Mantra కుటుంబ సభ్యులకు ఒక మంచి అవకాశం. నెలకు మీరు ఒక లక్ష రూపాయలు సంపాదించవచ్చు మీ ఫోన్ Contact, మీ What's Up Status Use చేసుకొని. ఫోన్: 6302280020 [H-796618]

■ Reach All Your Dreams Like Car, Home, Job, Business, Money, Marriage, Health, Ranks, Join Online Classes For Law of Attraction / Life Coach Harish: 9902015746 [H-189698]
■ Wanted Super stockist & with Distributors for ready to cook frozen meat taazameatonline1@gmail.com [WB-17511]

CHITS & DEPOSITS
■ కపిల్ చిట్స్ (Since 44 years) లో 10, 25లక్షలు, 30లక్షలు, 50లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. Vacant + చిట్స్ కలవు. సంప్ర: 8464919899 [H-782758]
■ కవీంద్ర, శ్రీరామ్ చిట్ ఫండ్‌లో 1 లక్ష నుండి 25 లక్షల Vacant & ఫ్రెష్ చిట్స్ కలవు. ఫైనాన్స్ సౌకర్యం కలదు. ఫోన్: 9492027245, 6309527694 [H-782703]

PERSONAL CARE

CHANGE OF NAME
■ I, Sumayya Fathima D/o Mohammad Samad Nawaz R/o 7-3-162, Rampur (P), Karimnagar (D), Telangana - 505001. Changed my name from Sauda Fathima to Sumayya Fathima for all records [H-796661]
■ I, Ravula Srinivas S/o Ravula Rajaiah R/o 6-16-161, Ambedkar Colony, Subash Nagar, Nizamabad T.S., changed my name as "Mohammed Saleem" [H-796144]
■ I, Ravula Lalitha W/o Ravula Srinivas R/o 6-16-161, Ambedkar Colony, Subash Nagar, Nizamabad, T.S., changed my name as "Salma Fathima" [HA-796145]
■ I, Ravula Avinash S/o Ravula Srinivas R/o 6-16-161, Ambedkar Colony, Subash Nagar. Nizamabad, T.S., changed my name as "Mohammed Abdullah" [HA-796146]
■ I, Ravula Akhila D/o Ravula Srinivas R/o 6-16-161, Ambedkar Colony, Subash Nagar, Nizamabad, T.S., changed my name as "Mariya Saleem" [HA-796147]

OLD AGE HOME
■ వృద్ధులు, Rtd ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్. ఉప్పల్ మరియు ECIL-కీసర రోడ్, చీర్యాల్ 'x' రోడ్. భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 9515474083 [H-778833]

TOURS & TRAVELS
■ 14/10/24 ఉజ్జయిని, సోమనాథ్, 4 జ్యోతి". 17/11 రామేశ్వరం యాత్ర. 5/12 కాశీలో 9 నిద్రలు. జనవరి 20 పూరి, కలకత్తా, వైద్యనాథ్, కామాఖ్య యాత్ర. జంగం శ్రావణ్ స్వామి. ఫోన్: 9704841370, 9491010560 [HA-14402]

WATER PROOFING
■ శ్రీ సాయి భవాని వాటర్ ప్రూఫింగ్ టెర్రస్, సీలింగ్, సైడ్ వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, బాత్రూమ్స్ ఎటువంటి లీకేజ్ అయినా కెమికల్స్‌చే 10 సం॥ల గ్యారెంటీతో చేయబడును. 9948270898 [H-796328]

Wanted
■ స్టార్ హోటల్స్/MNC కంపెనీ స్టాఫ్, హెల్పర్స్, సె॥గార్డ్స్, సూ॥వైజర్స్, B.SC (కెమిస్ట్రీ), ITI, సర్వీస్ బాయ్స్ (M/F) జీ: 18000-25000, రూం + మీల్స్. ఫోన్: 8466882075 / 7702007619 [H-782704]
■ ప్రముఖ విద్యాసంస్థకు మేల్ మార్కెటింగ్ ఇన్‌ఛార్జ్ కావలెను. Age Below 40 years. Salary upto: 30000/- పనిచేయు స్థలం అమీర్‌పేట, హైదరాబాద్. Please Contact: 92487 33323 [G-5591]
■ శ్రీలక్ష్మి హోంకేర్: హైదరాబాద్ నందు వృద్ధులకు, పేషెంట్లకు సేవ చేయుటకు బేబీకేర్ ఇంటి/వంట పనికి స్త్రీ/పు॥ కావలెను. జీతం: 17000 రూం+మీల్స్ ఫ్రీ ✆ 9347148051 [G-2137]
■ ప్యాకింగ్, డెలివరీ, సిస్టమ్ ఆపరేటర్, అకౌంట్స్, Auto Cad, ప్రొడక్షన్, సూపర్‌వైజర్, అర్హత 5th to డిగ్రీ, డిప్లొమా, B.Tech, జీతం: 20 to 35, డైరెక్ట్ జాబ్. ✆ 96182 40094 [B-3991]
■ ఫిక్స్‌డ్ శాలరీ(30వేలు)+కమీషన్ + ఇన్సెంటివ్ తో కలిపి నెలకు లక్ష వరకు, రియల్ ఎస్టేట్ కంపెనీ మార్కెటింగ్, సేల్స్, రిటైర్డ్, చిట్స్, ఏజెంట్లు, అసోసియేట్స్ వెం॥ కావలెను ✆ 82470 06127 [B-3992]
■ వంట, ఇంటి పనికి, పిల్లలను, వృద్ధులను, పేషెంట్స్‌ని చూసుకోవడానికి, కేర్‌టేకర్స్, ఆయాలను మీ ఇంటి వద్దకు పంపబడును 20-40 సం. స్త్రీ/పు వర్కర్స్ కావలెను. ఫోన్: 6309807798, 9121099519 [H-800443]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ సూపర్ వైజర్స్, నర్సులు, కాంపౌండర్స్, ఆయాలు, హౌస్‌కీపింగ్ భార్యాభర్తలు కావలెను. 9391036931, 9246585901 [HA-14415]
■ అన్నపూర్ణ హోమ్ కేర్‌లో కేర్ టేకర్స్, పేషెంట్ కేర్, పెద్దవారికి సేవ చేయడానికి ఆయాలు, స్త్రీ/ పురుషులు కావలెను. నెలకే 16000 to 30000 రూమ్ + మీల్స్ ఫ్రీ. & టెలికాలర్స్ కావలెను. ఫోన్: 9390427694 [H-779001]
■ శ్రీమంతుల ఇంట్లో ముసలివారికి సేవ చేయుటకు చిన్నపిల్లలను చూసుకొనుటకు వంట/ఇంటి పని, పేషెంట్ కేర్ స్త్రీ/పురుషులు కావలెను జీతం: 15000 To 30000/- +రూం+భోజనం ఫ్రీ. ఫోన్: 6303835653, 8688432635 [H-779003]
■ *Lotus రియాల్టీ కార్పొరేట్ రియల్ ఎస్టేట్ సంస్థ, Hyd బ్రాంచ్ కొరకు డైరెక్టర్స్, టీం 'లీడర్స్, Executives & టెలికాలర్స్ కావలెను. Good Salary + Excellent Support* ఫోన్: 7095 533 533 [H-796615]
■ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు ఇంటిపని / వంట పని చేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 20K. ఫోన్: 8977639662 / 8977639663 [H-796262]
■ ఆఫీస్ బాయ్ కావలెను. వయస్సు: 20-30 సం॥ చిరునామా: మాదాపూర్, హైదరాబాద్. జీతం: 10,000 - 13,500. ఫోన్: 8309080683 [HA-32473]
■ జెన్యూన్ జాబ్. మీ ఇంటి దగ్గరే ఉండి పని చేస్తూ ప్రతిరోజు మంచి సంపాదన సంపాదించుకోవచ్చు నో టార్గెట్స్. ఫోన్: 8466907069, 8886833452, 8886664991 [HA-15764]
■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 04040123376 [H-800440]
■ ప్రముఖ బట్టల షాపులో పనిచేయుటకు, సేల్స్‌మెన్స్, హెల్పర్స్ (మేల్) కావలెను. @ KPHB మెట్రో, కూకట్‌పల్లి ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ఫోన్: 7780104817 [HA-32625]
■ Wanted Field Officer for Renowned Security Company Salary upto 25,000/-. Fuel and Perks Incentives extra. Contact: 9885496387, 9246183006 [HA-14414]
■ Wanted Sales & Marketing Executives in Medical Field for Reputed Organization TS and AP. Exp: 3-5 Yrs. Good Salary & Incentives. Ph: 9704306313 [HA-14408]
■ Stenographer Male Required to work in a Lawyer's office as part time worker Driving 7pm to 11pm office Situated at Abids Call: 9246520264. During 6pm to 8pm [HA-14413]
■ Wanted Female System Operator & Accountant, and Male field executive @ Nacharam, Mallapur Ph: 9989517884, 9347454607 [HA-15778]
■ Wanted Telecallers & Marketing Executives (M&F). Ph: 7702885558, 9989654023 [HA-695]
■ Looking for ambitious individuals to Join a Reputed Real Estate Company. Be your Own Boss, Set Your Own Hours, and earn a Substantial Income. Call 7416551400 [HA-3728]
■ Wanted Collection Boys For Door to Door Collection. Ph: 9395559626, 9652334426 [HA-98106]
■ Granite Block Marker Required in AP / Telangana For EOU Bangalore. Kandoi@indiagranite.com [HA-03224]

FACULTY TEACHERS
■ Wanted Exp. Teachers For All Subjects Primary, Pre-Primary, High School @ The Astrid Rowe Memorial High School. Karmika Nagar. Ph: 9390988112, 9346224315 [H-783053]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు — జోన్ సెంటర్స్
సాక్షి క్లాసిఫైడ్స్
3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు). ప్రతి అదనపు లైనుకు రూ. 540/-
గమనిక: ఇకపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9912225453	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9912225453
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్ రికవరీ బ్రాంచ్-1 (కోడ్ : 05172)
2వ అంతస్తు, TSRTC కమ్యూటర్ ఎమెనిటీ సెంటర్, బస్ టెర్మినల్ కాంప్లెక్స్, కోఠి, హైదరాబాద్ - 500095, తెలంగాణ రాష్ట్రం, ఇ-మెయిల్ : sbi.05172@sbi.co.in

అనుబంధం-IV A (రూల్ 8(6)కు నిబంధన చూడండి)
ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) కు నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ ఛార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనంలోకి తీసుకోబడినవి, రుణగ్రహీత : M/s. Maxxtouch Impex India Private Limited, డి.నం. 4-1-327 నుండి 337/ఇ, సాగర్ ప్లాజా, 3వ అంతస్తు, ట్రూప్ బజార్, అబిడ్స్, హైదరాబాద్, తెలంగాణ - 500 001, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు శ్రీమతి సీమా హర్వాణీ, భర్త రాజకుమార్ హర్వాణీ (మేనేజింగ్ డైరెక్టర్) మరియు శ్రీమతి పేట లక్ష్మీమూర్తి, భర్త శ్రీ వెంకట రమణమూర్తి, శ్రీ పేట వెంకట రమణమూర్తి, తండ్రి కృష్ణమూర్తి (డైరెక్టర్లు), గ్యారంటార్లు : 1) శ్రీమతి సీమా హర్వాణీ, భర్త రాజకుమార్ హర్వాణీ, ఫ్లాట్ నం. 507 మరియు 508, వశిష్ట అర్రం అపార్ట్‌మెంట్, 5వ అంతస్తు, రాంకోఠి, హైదరాబాద్-500 002, తెలంగాణ, 2) శ్రీ హరీష్ కుమార్ హర్వాణీ, తండ్రి మురళీధర్ హర్వాణీ, ఇ.నం. 21-1-848, రికాబ్‌గంజ్, జూబిలీ చార్మినార్, హైదరాబాద్-500 002, తెలంగాణ. 3) శ్రీమతి పేట లక్ష్మీమూర్తి, భర్త శ్రీ వెంకట రమణమూర్తి, ఫ్లాట్ నం. 102/బి, 1వ అంతస్తు, రాధాకృష్ణ ఎస్టేట్స్, కెపిహెచ్‌బి కాలనీ, ఫేజ్-1 మరియు 2, హైదరాబాద్-500 072, 4) శ్రీ పేట వెంకట రమణమూర్తి, తండ్రి కృష్ణమూర్తి, ఫ్లాట్ నం. 102/బి, 1వ అంతస్తు, రాధాకృష్ణ ఎస్టేట్స్, కెపిహెచ్‌బి కాలనీ, ఫేజ్-1 మరియు 2, హైదరాబాద్ - 500 072, తెలంగాణ మరియు 5) శ్రీ పేట దేవశ్రీ సాయికృష్ణ, తండ్రి వెంకట రమణ మూర్తి, ఫ్లాట్ నం. 102/బి, 1వ అంతస్తు, రాధాకృష్ణ ఎస్టేట్స్, కెపిహెచ్‌బి కాలనీ, ఫేజ్-1 మరియు 2, హైదరాబాద్-500 072, తెలంగాణ వారి నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలసిన బకాయిలు 14.10.2022 నాటికి రూ. 6,26,51,649/- (ఆరు కోట్ల ఇరవై ఆరు లక్షల యాభై ఒక్క వేల ఆరు వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + 14.03.2024 నుండి వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైనవి రాబట్టుకొనుటకు సదరు ఆస్తి "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికన 20.08.2024న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) / గ్యారంటార్(లు)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

ఆస్తి ఐడి : SBIN778174956080 / Auction ID - 2299 : SRO, కూకట్‌పల్లి వద్ద నమోదైనా డాక్యుమెంట్ నంబరు 1015/1998, తేది : 18.03.1998 ప్రకారం శ్రీమతి పేట లక్ష్మీమూర్తి, భర్త వెంకట రమణమూర్తికి చెందిన వుండి హైదరాబాద్, బాలానగర్ మండలం, కూకట్‌పల్లి గ్రామం మరియు మున్సిపాలిటీ, కెపిహెచ్‌బి కాలనీ, బ్లాక్ నం. 25, వార్డు నం. 31, సర్వే నం. 1063లోని మొత్తం 2077 చ.గ.ల భూమిలో 24 చ.గ.ల విస్తీర్ణం అవిభాజ్య వాటా భూమితో 1046 చ.అ.ల బిల్టప్ ఏరియాతో (కామన్ ఏరియాతో సహా) మున్సిపల్ డోర్ నం. 15-24-315/1/29తో రాధాకృష్ణ ఎస్టేట్స్, 1వ అంతస్తు, ఫ్లాట్ నం. 102-బి యావత్తు. సరిహద్దులు : తూర్పు : కారిడార్ మరియు ఫ్లాట్ నం. 103-బి, పశ్చిమం : ఖాళీ, ఉత్తరం : ఖాళీ, దక్షిణం : ఫ్లాట్ నం. 101-బి.

రిజర్వు ధర : రూ.43,50,000/-, బయానా : రూ.4,35,000/-, బిడ్ ఇంక్రిమెంట్ : రూ.20,000/-
వేలం తేది : 20-08-2024, వేలం సమయం : ఉ.10.00 గం. నుండి మ.2.00 గం. 10 నిమిషాల ఆటో ఎక్స్‌టెన్షన్‌తో
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : 01.08.2024 నుండి 18.08.2024 వరకు ఉ.11.00 గం. నుండి సా. 4.00 గం. మధ్య

1) అధీకృత అధికారి పరిజ్ఞానం మరియు సమాచారం మేరకు ఏ ఆస్తిపైన తాకట్టు రుణభారాలు లేవు. అయితే కాగోరు బిడ్డర్లు వేలమునకు ఉంచబడిన ఆస్తి తాకట్టు రుణభారాలు, టైటిల్ మరియు ఆస్తిని ప్రభావితం చేయు క్లెయిమ్‌లు/ హక్కులు/ బకాయిలకు సంబంధించి తమ బిడ్ దాఖలు చేయుటకు ముందు తమ స్వంత స్వతంత్ర విచారణలు జరుపుకొనవలెను. ఏవేని స్పష్టీకరణలు లేదా తదుపరి వివరాల కోసం అథరైజ్డ్ ఆఫీసర్ శ్రీ డి.జి. సురేష్ ఆత్రేయ, 9440201771, 7386623173 వారిని మరియు బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s PSB అలియన్స్, వెబ్‌పోర్టల్ https://www.ebkray.in. పై కూడా సంప్రదించవచ్చు. ఆసక్తిగల బిడ్డర్లు ఇ-వేలం వెబ్‌సైట్‌లో నమోదు చేసుకున్నట్లు తమంతటతాము రూఢీ చేసుకోవాలి మరియు ఇ-వేలం తేదీకి ముందు https://www.ebkray.inలో ఏర్పాటుచేసిన మార్గదర్శకాల ప్రకారం సర్వీస్ ప్రొవైడర్ ఏర్పాటు చేసిన వర్చువల్ వ్యాలెట్‌లో బయానా డిపాజిట్ చేయాలి.
2) వర్తించే విధంగా స్టాంప్ డ్యూటీలు/ అదనపు స్టాంప్ డ్యూటీ/ ట్రాన్స్‌ఫర్ ఛార్జీలు/ రుసుము మొ॥ మరియు ఎవరికైనా చెల్లించవలసిన అన్ని చట్టబద్ధమైన/ చట్టబద్ధం కాని బకాయిలు, పన్నులు, రేట్లు అసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజు మొ॥ వాటిని కూడా కొనుగోలుదారే భరించవలెను.
3) కాగోరు బిడ్డర్లు లాగిన్ ID మరియు పాస్‌వర్డ్ క్రియేట్ చేసుకొనుట, డేటా అప్‌లోడింగ్, బిడ్ డాక్యుమెంట్ల దాఖలు, ట్రైనింగ్/ డెమాన్‌స్ట్రేషన్, ఆన్‌లైన్ బిడ్డింగ్ పై నియమనిబంధనలు మొ॥వాటి కొరకు సహాయం అవసరమైనచో వెబ్‌సైట్ https://www.ebkray.in దర్శించండి. దీనికి బ్యాంకింగ్ ప్రక్రియ ప్రకారం కొంత సమయం పడుతుంది కనుక బిడ్డర్లు తమ స్వంత ప్రయోజనం దృష్ట్యా ఆఖరి నిమిషంలో ఏవైనా సమస్యలను నివారించుటకు తగినంత ముందుగా ప్రీ-బిడ్ EMD మొత్తాన్ని దాఖలు చేయవలసిందిగా సూచించబడుచున్నారు.
4) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ : https://www.sbi.co.in మరియు https://www.ebkray.in లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.

ప్రదేశం : హైదరాబాద్ తేది : 29.07.2024
సం/- అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB-1, కోఠి, హైదరాబాద్

కెనరా బ్యాంక్ భారత ప్రభుత్వ రంగ సంస్థ Syndicate
NS రోడ్ హైదరాబాద్ బ్రాంచ్
ఫోన్ నం. 9440905000, 9963602377
ఇ-మెయిల్ ఐడి: cb13000@canarabank.com

అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ ఛార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తి, కెనరా బ్యాంక్ NS రోడ్ బ్రాంచ్ హైదరాబాద్ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/ భౌతిక స్వాధీనంలోకి తీసుకోబడినది, M/s. నందిత గ్రానైట్స్ నుండి కెనరా బ్యాంక్ NS రోడ్ బ్రాంచ్, హైదరాబాద్‌కు చెల్లించాల్సిన బకాయి రూ.2,41,03,435.11/- (25-07-2024 నాటికి కాంట్రాక్చువల్ బకాయిలు) రాబట్టుకునేందుకు సదరు ఆస్తి "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అ విధంగానే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" స్థితిలో 28-08-2024న విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటార్(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

వేలం తేది మరియు సమయం: 28-08-2024న ఉ.11:30 గం. నుండి మ.12:30 గం.
బయానాను 27-08-2024న లేదా ఆలోగా సా.5.00 గం.లోగా డిపాజిట్ చేయాలి

ఆస్తి వివరాలు మరియు పూర్తి వివరణ: ఇంతకుముందు మల్కాజ్‌గిరి మున్సిపాలిటీ ఇప్పుడు GHMC మల్కాజ్‌గిరి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో సర్దార్‌పటేల్ నగర్ (బ్లాక్ నం.42 క్రింద కవర్ చేయబడినది) వద్దగల సర్వే నం. 359/1 & 359/3 లోని 1354.0 చ.గజాలు లేదా 1131.94 చ.మీటర్ల మొత్తంలో 61.0 చ.గజాలు లేదా 51.0 చ.మీటర్ల అవిభాజ్య వాటా భూమితో ప్లాట్ నం.52, 53, 60 భాగం & 61 గల ఆవరణ, సదరు విజయాన్ త్రయంబకంలోని మొదటి అంతస్తులో 1495.0 చ.అ. బిల్టప్ ఏరియా కలిగిన నం.101 గల రెసిడెన్షియల్ ఫ్లాట్ యావత్తు (కామన్ ఏరియా, బాల్కనీలు, మెట్లు, మార్గాలు, 1 టూ వీలర్ పార్కింగ్ & 1 కార్ పార్కింగ్‌తో కలిపి) మరియు సరిహద్దులు: ఉత్తరం: మెట్లు మరియు ఫ్లాట్ నం.102, దక్షిణం: ఖాళీ, తూర్పు: కారిడార్ మరియు ఫ్లాట్ నం.105, పశ్చిమం: ఖాళీ.

ఆస్తి రిజర్వు ధర రూ.50,44,000/- మరియు బయానా రూ.5,04,400/-

*బ్యాంకుకు తెలిసిన మేరకు తాకట్టు రుణభారాలు లేవు.
*ఆస్తి బ్యాంక్ యొక్క లాంఛనప్రాయ స్వాధీనంలో ఉంది.
అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com) లో ఏర్పాటు చేసిన "E-Auction" లింక్‌ను రిఫర్ చేయండి లేదా శ్రీ జి. రవీందర్, NS రోడ్ బ్రాంచ్ హైదరాబాద్, కెనరా బ్యాంక్, ఫోన్ నం.9440905000, 9963602377 వారిని ఏ పనిరోజునైనా కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చును.

తేది: 26-07-2024, ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్